# విచ్చలవిడి ఫీజుల వసూళ్లను కట్టడి చేయండి

- విద్యార్థులు, తల్లిదండ్రులను మానసిక క్షోభకు గురి చేస్తున్న యాజమాన్యాలు
- చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్
- చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులకు ఫిర్యాదు



**కొత్తగూడెం, అక్టోబర్23(కెరటం ప్రతినిధి)**

అధిక ఫీజులతో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులను, వారీ తల్లిదండ్రు లను మానసిక క్షోభకు గురి చేస్తున్నాయని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ మండిపడ్డారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సుమిత్రా దేవి, లాయర్ సాదిక్ పాషాకు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యను వ్యాపారం చేస్తూ కొన్ని విద్యాసంస్థలు సాధారణ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని ధ్వజమెత్తారు. ఇష్టానుసారంగా దోచుకుంటున్న సంభందిత శాఖ అధికారులు పట్టించుకోక పోవడం పలు అనుమానాలకు తావిస్తుందనీ పేర్కొన్నారు.

నిరంతర పర్యవేక్షణ లేకపోవడంతో ప్రైవేట్ పాఠశాలల యాజమా న్యాలు విచ్చలవిడిగా ఫీజులు దండుకోవ డమే కాకుండా కనీస నిబంధనలను పాటించడం లేదని విమర్శించారు. విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం 25% సీట్లను ఉచితంగా ఇవ్వాలనే నిబం ధనలను ఏ ఒక్క పాఠశాల యాజమాన్యం పాటించడం లేదని వివరించారు. 14 సంవత్సరాల లోపు పిల్లలను ఫీజుల పేరుతో ఇబ్బందులకు గురి చెయ్యొద్దనే నిబంధన ఉన్నప్పటికీ కొత్తగూడెం నియోజక వర్గంలో మాత్రం అందుకు విరుద్ధంగా పిల్లలు ఫీజులు కట్టలేదని పరీక్షలకు కూడా అనుమతించడం లేదనీ చెప్పారు.కొందరు తోటి విద్యార్థుల ముందు అవమానాలకు గురవుతూ పాఠశాలకు వెళ్లేందుకు జంకుతున్నారని అవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం జరుగుతున్న ఎఫ్ఎ-వన్ పరీక్షలకు అనుమతించకుండా బ్లాక్ మెయిల్ పాల్పడడం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. విద్యా శాఖ అధికారులు ఇప్పటి కైన ప్రైవేటు పాఠశాలల నుంచి వచ్చే ముడుపుల మత్తును పక్కనపెట్టి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, బహుజన కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.






## ఆటోకి నిప్పంటించిన గుర్తు తెలియని దుండగులు

- సుమారు రూ.1.50లక్షల ఆస్తినష్టం
- జీవనాధారం కోల్పోయిందని బోరున విలపించిన బాధితులు
- న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు
- కావాలనే నాపై కుట్రతో ఆటోకు నిప్పంటిచారు : కారుమంచి శివ

**తల్లాడ అక్టోబర్23(కెరటం ప్రతినిధి)**

కాయాకష్టం చేసుకుని కుటుంబ పోషణకు బాటసగా ఉంటుందన్న ఆశతో కొనుకున్న ఆటోకు గుర్తు తెలియని దుండగులు నిప్పంటించారు. ఇందుకు సంబంధించి బాధితులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..

ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పాత మిట్టపల్లి గ్రామానికి చెందిన కారుమంచి శివ అనే వ్యక్తి ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం అర్ధరాత్రి ఇంటి బయట ఉన్న ఆటోకు గుర్తుతెలియని దుండగులు నిప్పటించారు. గమనించిన కొందరు స్థానికులు హుటాహుటిన అక్కడికి చేరుకుని మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనలో ఆటో పూర్తిగా కాలిపోగా, సుమారు రూ.1.50లక్షల వరకు ఆస్తినష్టం సంభవించింది. కారుమంచి శివ కుటుంబం కాయకష్టం చేసి పైసా పైసా కూడబెట్టి దానికి తోడు అప్పు చేసి సొమ్ముతో ఆటో కొనుక్కోని కుటుంబం మొత్తం దాని మీదనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అయితే కావాలనే ఉద్దేశ్యపూర్వకంగానే తన ఆటోని తగులబెట్టారని ఆయన కన్నీటి పర్యంతం అయ్యాడు. తనకు న్యాయం చేయాలని తల్లాడ పోలీసు వారికి విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనతో గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ హేయమైన చర్యను రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, ప్రజలు, గ్రామస్తులు, ముక్త కంఠంతో ఖండిస్తూ బాధిత కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## చిన్నారులను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరం

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి**

**కొత్తగూడెం, అక్టోబర్23(కెరటం ప్రతినిధి)**



బడి ఈడు పిల్లలను తప్పనిసరిగా బడిలో చేర్పించాలని న్యాయమూర్తి అన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం “బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన” క్యాంపెన్ లో భాగంగ బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి స్థానిక కొత్తగూడెంలో ఉన్న చిన్న బజార్, పెద్ద బజారులలోని కిరణం షాపు, షాపింగ్ మాల్స్, వ్యాపార సంస్థలలో ఆకస్మిక తనికి నిర్వహించారు. తనిఖీలలో భాగంగ చిన్న బజారులో ఉన్న రాయల్ కిరాణా షాపులో బాల కార్మికుడిని గుర్తించారు. బాలుడు వివరాలను తెలుసుకొని అతడి తల్లిని పిలిపించి తప్పనిసరిగా బడిలో చేర్పించాలని ఆదేశించారు. 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకున్నట్లయితే బాల కార్మిక చట్టం ప్రకారం పనిలో పెట్టుకున్న యజమాని పైన కేసును నమోదు చేయడం జరుగుతుందని కిరాణా షాప్ యజమానిని న్యాయమూర్తి హెచ్చరించారు. ఆ బాలుడిని తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించే బాధ్యతను యజమాని మరియు తల్లి తీసుకొని స్కూల్ లో అడ్మిషన్ చేయించిన వివరాలను తెలియపరచాలని ఆదేశించారు. ఈ తనికిలో భాగంగ కొత్తగూడెం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మహమ్మద్ షర్ఫుద్దీన్, న్యాయవాది మెండు రాజమల్లు పాల్గొన్నారు.